# శిబి చక్రవర్తి

పిల్లలూ మీరు శిబి చక్రవర్తి పేరు పినే ఉంటారు కదా..ఆయనకి అంత పేరు ప్రఖ్యాతులు ఎలా వచ్చాయో తెలుసా? ఆయాన మహా దానశీలి, శరణు చొచ్చిన వారిని వదిలేసే అలవాటు లేని వాడు, ఆడిన మాట తప్పే ప్రసక్తే లేని వాడు. అందుకనే ఆయన పేరు ఈ భూమి ఉన్నంత కాలం సిలిచి ఉంటుంది. చిన్న ఉదాహరణగా ఇక్కడ ఒక కథ చెప్పుకుందామా ?

ఒక సారి ఆయన్ని ఇంద్రుడు, అగ్నిదేవుడు పరీక్షించతలచారు. ఇంద్రుడు డేగ రూపాన్ని, అగ్ని దేవుడు పావురం రూపు ధరించారు. పావురాన్ని డేగ తరుముకుంటూ రాగా,ఆ పావురం శిబి చక్రవర్తి వద్దకి వచ్చి కాపాడమని కోరింది. దానికి ఆయన అభయమిచ్చాడు.









మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు డేగ రూపంలో ఉన్న ఇంద్రుడు " ఈ పావురం నా ఆహారం. నువ్వు దానికి అభయమిచ్చి, నా ఆహారాన్ని నాకు కాకుండా చేశావు. ఇది న్యాయమా?" అని ప్రశ్నించగా అప్పుడు శిబి చక్రవర్తి " అవును నేను ఈ పావురానికి అభయమిచ్చాను. నీకు కావలసినది ఆహారమే కదా! ఈ పావురం కాక మరేదయినా ఆహారం కోరుకో" అని అన్నాడు. అప్పుడు ఆ డేగ "అయితే ఆ పావురమంత బరువుకల మాంసాన్ని నీ శరీరం నుంచి నాకు ఇవ్వు" అని అడిగింది.

అప్పుడు శిబి చక్రవర్తి కొంచెం కూడ వెనకాడకుండా, తక్కెడ తెప్పించి పావురాన్ని ఒక వైపు పెట్టి, మరో వైపు తన తొడ నుండి మాంసం కోసి మరో వైపు పెట్టసాగాడు. ఆశ్చర్యంగా ఎంత మాంసం కోసి పెట్టినా పావురమే బరువు ఎక్కువ తూగ సాగింది.

అప్పుడు శిబి తన పూర్తి శరీరాన్ని డేగకు ఆహారంగా ఇవ్వడానికి సిద్ధమయ్యి తక్కెడలో కూర్చున్నాడు. అప్పుడు అగ్ని, ఇంద్రుడు తమ నిజ రూపం ధరించి ఆయన త్యాగబుద్ధిని కొనియాడి అతని శరీరాన్ని యధాప్రకారం ఉండేటట్టు చేశారు.

అదర్రా పిల్లలూ మన శిబి చక్రవర్తి కథ. మరి ఇందులో నీతి ఏమిటి ?

ఆపదలో ఉండి శరణు చొచ్చిన వాడిని కాపాడటం మన విధి. దాని కోసం మన ప్రాణాలు ఇవ్వవలసి వచ్చినా అందుకు సిద్ధంగా ఉండాలి.

మరి కథ కంచికి మనం ఇంటికి..

Keywords: Sibi chakravarti, indruDu, DEga, agni dEvuDu , pAvuram, paavuram, pAvurAyi, daana Sili, satyamEva jayatE



PDF created with pdfFactory trial version www.pdffactory.com